
## మత విద్వేషాలు రెచ్చగొడితే చర్యలు తప్పవు

### -జిల్లా ఎస్‌పి సిహెచ్ రూపేష్ చెన్నూరి

**సంగారెడ్డి టౌన్, జనవరి 24, ప్రభాతవార్త:** మత విద్వేశాలు రెచ్చగొట్టే విధంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్‌పి సిహెచ్ రూపేష్ చెన్నూరి హెచ్చరించారు. బుధవారం ఎస్‌పి మాట్లాడుతూ ఒకరి మత సాంప్రదాయాలను మరొకరు గౌరవించినప్పుడే మత సామరస్యం నెలకొంటుందని గుర్తు చేశారు. జిల్లా ప్రజల ప్రశాంత వాతావరణానికి భంగం కలిగిస్తే ఎంతటి వారైనా చర్యలు తప్పవన్నారు. వాట్సాప్ గ్రూపుల్లో ఫేక్ మెసేజ్, వీడియోలు పెట్టితే గ్రూప్ అడ్మిన్‌పై చర్యలుంటాయన్నారు. ప్రజలు వదంతులను నమ్మరాదని, వాట్సాప్ గ్రూపులలో చక్కర్లు కొట్టే ఫేఖ్ మెసేజ్, వీడియోల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. కులమతాలకు అతీతంగా పండగలు జరుపుకుంటే సమాజం ప్రశాంతంగా ఉంటుందని, ఫలితంగా తాము అభివృద్ధి చెందుతామని, ఫలితంగా సమాజం బాగుపడటం తధ్యమన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కల్గించే అల్లరి మూకలపై ప్రత్యేక నిఘా ఉందని జిల్లా ఎస్‌పి సిహెచ్ రూపేష్ చెన్నూరి సూచించారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త



## 10వ తరగతి భవిష్యత్తుకు పునాది

### -జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి

**సంగారెడ్డి మున్సిపాలిటి, జనవరి 24, ప్రభాతవార్త:** ప్రతి మనిషి జీవితంలో 10వ తరగతి తన భవిష్యత్తుకు పునాది వేస్తుందని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అన్నారు. బుధవారం సంగారెడ్డిలోని టీఎన్జీవో భవన్‌లో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు (జిల్లాలోని 20 బీసీ వసతి గృహాల్లో 10వ తరగతిలో విద్యను ఆర్జిస్తున్న 209 మంది) ప్రేరణ శిక్షణ తగరతులను నిర్వహించారు. కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసిన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ఉన్నతంగా ఎదిగేందుకు చదువు అవసరమని, అందుకు చదువుపై నిర్లక్ష్యం వహించవద్దన్నారు. రానున్న 55 రోజుల్లో విద్యార్థులు ప్రణాళిక బద్దంగా, క్రమ శిక్షణతో చదువుకోవాలన్నారు. కలెక్టర్‌గా మారేందుకు ఏ విధంగా చదవాలని, ప్రణాళికలు ఎలా రూపొందించుకోవాలని పలువురు విద్యార్థులు కలెక్టర్ వల్లూరు క్రాంతికి మార్గదర్శనం చేయాలన్న వినతి మేరకు కలెక్టర్ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ప్రణాళికతో, సబ్జెక్టువారిగా ఎలా చదవాలన్నది వ్యక్తిగతంగా ప్లాన్ చేసుకోవాలని, చదివింది క్వాలిటీగా ఉండాలని రగ్యూలర్‌గా రివిజన్ చేసుకోవాలని, రాస్తూ చదవాలని మానసికంగా స్థిర నిర్ణయం తీసుకుని కమిట్‌మెంట్‌తో ఉండాలని, పట్టుదలతో చదివి అనుకున్నది సాధించాలన్నారు. అనుకున్నది సాధించకపోతే నిరాశ చెందవద్దని, రానున్న ఆవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్బంగా దాద సత్యనారాయణ అందచేసిన ఆల్‌ఇన్‌వన్ బుక్, ఎగ్జామ్ ప్యాడ్, జామెట్రీ బాక్స్‌లను విద్యార్థులకు కలెక్టర్ అందచేశారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జగదీష్, పరిశ్రమల శాఖ జిఎ ం ప్రశాంత్, మోటివేట్ స్పీకర్ మల్లికార్జున్‌రావు, కూన వేణుగోపాల్, ఆయా సబ్జెక్టుల ఎక్స్‌పర్ట్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

# అనీమియా ముక్త్‌గా తెలంగాణ రూపొందాలి



సమావేశంలో మాట్లాడుతున్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా

**-ఇంటర్‌లోపు విద్యార్థులందరికి ఉచితంగా రక్తపరీక్షలు**

**-రాష్ట్రంలో 300 మెడికల్ బృందాలు**

**-10లక్షల మందికి లబ్ధి**

**-వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా**

**చౌటకూరు, జనవరి 24, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం అనీమియా నుంచి విముక్తి పొందాల్సిన అవసరం ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ రాజనర్సింహా పిలుపు నిచ్చారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలంలోని శివంపేటలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన అనీమియా ముక్త్ తెలంగాణ కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అనీమియా ముక్త్ తెలంగాణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయన్నారు. విద్యార్థులకు రక్తహీనత ఉండకూడదన్న ఉద్దేశంతో రాష్ట్ర స్థాయిలో అనీమియా ముక్త్ తెలంగాణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. 18 సంవత్సరాల వయసు వరకు ప్రతి అమ్మాయి, అబ్బాయి ఆరోగ్యంగా ఉండేందుకు రక్తహీనత నిర్యూలించాలన్నారు. రక్తంలో హిమాగ్లోబిన్ 10 శాతం కంటే తక్కువైనప్పుడు రకత్హీనత ఏర్పడి నీరస పడతారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే నెల రోజులు ప్రతి నిత్యం 100 నుంచి 300 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి రక్తహీనతతో అవస్థలు పడుతున్న విద్యార్థులను గుర్తించి మందులు అందచేయడం జరుగుతుందన్నారు. హిమోగ్లోబిన్ లెవల్స్ పెరగడానికి ఆహారంలో ఐరన్ లోపం లేకుండా చూసుకోవాలని, అందుకు పౌష్టికాహారం తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. నేటి బాలలైన విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే రేపటి సమాజం బలంగా ఉంటుందన్నారు. ఈ సందర్బంగా విద్యార్థులకు మంత్రి దామోదర్ రాజనర్సింహా ఐరన్ టాబ్లెట్ మందు బిళ్లలను అందించారు. విద్యార్థులకు ఉచితంగా అందించే మందు బిళ్లలను డాక్టర్ల సూచనల మేరకు వినియోగించాలన్నారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్‌వి కర్ణన్ మాట్లాడుతూ రాష్ట్రంలో 10 లక్షల మంది విద్యార్థులకు రక్తహీనత పరీక్షలు ఉచితంగా నిర్వహించనున్నామన్నారు. రాష్ట్రంలో 300 వైద్య బృంధాలు పరీక్షలు నిర్వహిస్తారని, ఒక్కో బృంధం నిత్యం 250 మందికి పరీక్షలు చేస్తారన్నారు. మనిషికి రక్తం ముఖ్యమో, రక్తానికి హిమోఉగ్లోబిన్ అంతే ముఖ్యమన్నారు. రక్తహీనత నివారణకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి మాట్లాడుతూ జిల్లాలో రక్తహీనత సమస్య లేకుండా నివారించేందుకు ఎవరికి వారు తమ వంతు కృషి చేయాలని సూచించారు. రక్తహీననతో బాధపడే బాలికలు పెళ్లయ్యాక గర్బందాల్చిన సందర్బంలో అవస్థలు పడాల్సి వస్తుందని, అందుకు చిన్నప్పుడే తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గాయత్రీ దేవి, డాక్టర్లు, అందోల్ ఆర్‌డిఓ, పోలీసు అధికారులు, ఎంపిడిఓ, తహాసీల్దార్, గ్రామ సర్పంచ్ రాజిరెడ్డి, ఉప సర్పంచ్ నత్తి దశరథ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గారెడ్డి, కాంగ్రెస్ నాయకులు అబేద్ హుస్సేన్, ఈశ్వర్ గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మంత్రి సమక్షంలో విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

## అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన రెవెన్యూ అధికారులు



అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్న దృశ్యం

**అమీన్‌పూర్, జనవరి24 ప్రభాతవార్త:** అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అక్రమ కట్టడాలపై అమీన్‌పూర్ రెవెన్యూ యంత్రాంగం కన్నెర్ర చేసింది. మున్సిపాలిటీ పరిధిలో బుధవారం సర్వే నెంబర్ 993లో గల భూమిలో అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన ఇండ్లను జేసీబీ సహాయంతో నేలమట్టం చేయడం జరిగింది. అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కూల్చివేతల ప్రక్రియ కొనసాగుతుందని, అక్రమంగా నిర్మించిన అన్ని నిర్మాణాలను తొలగిస్తామని రెవెన్యూ అధికారులు వెల్లడించారు.

## ఆసుపత్రిని తనిఖీ చేసిన కమిషనర్



సంగారెడ్డిలో ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలిస్తున్న కమిషనర్, కలెక్టర్‌లు

**సంగారెడ్డి టౌన్, జనవరి 24, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్‌వి కర్ణన్, జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతిలు బుధవారం ఆకస్మింకంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వెటర్నరీ వార్డు, ఎస్ఎన్‌సియు (వ జాత శిశు)వార్డు, ఓపి, గైనిక్, లేబర్ రూమ్, ఎల్‌డిఆర్ గదులను, ఆపరేసన్ థియోటర్‌లను పరిశీలించారు. ఆసుపత్రి పరసరాలు, పారిశుద్య నిర్వహణను ప్రత్యేకంగా పరిశీలించారు. ఆసుపత్రిలో చికిత్స అందు కుంటున్న రోగులతో అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. జాతీయ బాలిక దినోత్సవాన్ని పురష్కరించుకుని మెటర్నటి వార్డులో ఆడపిల్లల తల్లులకు కలెక్టర్, కమిషనర్‌లు పండ్లు పంపిణి చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా కమిషనర్ ఓపీ కౌంటర్లను పెంచాలని ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ అనిల్ కుమార్‌కు సూచించారు. జాతీయ బాలిక దినోత్సవంను పురష్కరించుకుని మెడికల్ కళాశాల ఆవరణలో కమిషనర్, కలెక్టర్‌లు మొక్కలు నాటారు. కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వాణి, మహిళా శిశు సంక్షేమ అధికారి సంధ్యారాణి, డాక్టర్లు, సిడిపిఓ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధకారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సిద్దిపేట కలెక్టరేట్ ఆవరణలో ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం మాక్ డ్రిల్ల్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** పదో బెటాలియన్ ఎన్‌డిఅర్‌ఎఫ్ బృందం అధ్వర్యంలో విపత్తు అపద వచ్చినప్పుడు, ప్రమాదం జరిగినప్పుడు లేదా టెర్రరిస్టులు అటాక్ చేసినప్పుడు రేడియేషన్ విడుదలైన సందర్బంగా ఏ విధంగా బాధిత వ్యక్తులను రక్షించడం వారిని రక్షించే సిబ్బంది ఏ విధంగా సురక్షితంగా విధులు నిర్వహించడంపై బుధవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట మాక్ డ్రిల్ల్ చేసి చూపించారు. అలాగే సామాన్య ప్రజానీకం ఏ విధంగా వారిని వారు రక్షించుకోవడం అనే అంశంపై మాక్ డ్రిల్ల్ చేసి చూపించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, అడిషనల్ డీసీపీ శాంతిభద్రతలు మల్లారెడ్డిలు మాట్లాడుతూ దేశంలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు పరిశ్రమలు, కర్మాగారాలు, భూగర్భ గనులలో ప్రమాదాలు, టెర్రరిస్టుల అటాక్ జరిగినప్పుడు ప్రజలను రక్షించేందుకు ఎన్డీఅర్‌ఎఫ్ బృందం తక్షణమే స్పందించి విశేష సేవలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టరేట్ అవరణలో నిర్వహించినందుకు ఎన్డీఅర్‌ఎఫ్ బృందానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పదో బెటాలియన్ ఎన్డీఅర్‌ఎఫ్ అడిషనల్ ఎస్పీ దామోదర్ సింగ్, ఇన్స్‌పెక్టర్ గౌతమ్‌కుమార్, అధికారులు సుధీర్, నవీ న్, నవీన్న, గేష్‌బట్టం, సందీప్, రావత్, స్వామి, ఎన్డీఅర్‌ఎఫ్ టీం సభ్యులు పాల్గొన్నారు.



మాక్ డ్రిల్ల్ నిర్వహిస్తున్న ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం

## ఇథనాల్ ఉత్పత్తి కర్మగారాన్ని నిలిపి వేయాలని ఆందోళన



రాజీవ్ రహదారిపై అందోళన చేస్తున్న గ్రామస్తులు

**బెజ్జంకి, జనవరి 24, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గుగ్గిళ్ల గ్రామంలో ఇథనాల్ ఉత్పత్తి కర్మగారం ఏర్పాటు నిపిలివేయాలని బుధవారం గ్రామస్తులు బెజ్జంకి క్రాసింగ్ గ్రామంలో గల రాజీవ్ రహదారిపై బైటాయించి నిరసన వ్యక్తం చేశారు. గ్రామంలో ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటు నిలిపివేయాలని గత కొన్ని రోజులుగా గ్రాస్తులు గ్రామ పంచాయతీ ఎదుట నిరవధిక సమ్మె చేపట్టగా అధికారులు గ్రామంలో పర్యటించి గ్రామస్తుల నిర్ణయం మేరకు ఫ్యాక్టరీ ఏర్పాటుపై ఉన్నత అధికారులకు నివేదిక అందస్తామని తెలపగా ఈ క్రమంలో ఎలాంటి సమాచారం లేకుండా సోమవారం సదరు ఇథనాల్ ఫ్యాక్టరీ సిబ్బంది ఫాక్టరీ ఏర్పాటుకు విద్యుత్ సరఫరా నిమిత్తం పనులు చేపట్టడంతో గ్రామస్తులు విద్యుత్ పనులను నిలిపివేసి బెజ్జంకి క్రాసింగ్ గ్రామంలో గల రాజీవ్ రహదారిపై బైటాయించి నిరసన వ్యక్తం చేశారు. ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం వలన వాయుకాలుష్యంతో పాటు నీటి కాలుష్యం ఏర్పడి ఇటు మానవాళికి అటు మూగజీవాలకు ప్రాణాపాయం వాటిల్లే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో యువతకు ఉదో ్యగ అవకాశాలు కల్పిస్తామని కంపెనీ యజమాన్యం కల్లబొల్లి మాటలు చెబుతున్నారని మా ప్రాణాలే పోతున్నప్పుడు ఉదో ్యగాలు మాకేందుకని గ్రామ యువకులు సైతం అందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తులు రహదారిపై బైటాయించడంతో సుమారు కిలోమీటర్ మేర ట్రాఫిక్ జామ్ అయింది. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు అధికారులు చరవాణిలో గ్రామస్తులతో మాట్లాడించడంతో సదరు కంపెనీ వారిని చర్చలకు పిలుస్తామని ఎవైనా అభ్యంతరాలు ఉంటే నేరుగా ఫిర్యాదు చేయాలని సూచించడంతో నిరసన విరమించారు. గ్రామంలో ఇథనాల్ కంపెనీ ఏర్పాటు చేస్తే నిరసన దీక్షను మరింత ఉధృతం చేస్తామని సంబంధిత అధికారులు కంపెనీ ఏర్పాటు నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### -హుస్నాబాద్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ కృష్ణతేజ్




విద్యార్థులతో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జ

**హుస్నాబాద్, జనవరి24, ప్రభాతవార్త** విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని హుస్నాబాద్ కోర్టు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ కృష్ణతేజ్ అన్నారు. బుదవారం రోజున జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని శ్రీచైతన్య పాఠశాలలో విద్యార్థులను న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణతేజ్ మాట్లాడుతూ విద్యార్థులు, బాలికల కోసం ఉన్న చట్టాలతో పాటు ప్రభుత్వం వారికి ఏర్పాటు చేసిన షీటీం, భరోసా, సఖి కేంద్రాలను గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులు శరీరక, మానసిక సమస్యలు తలెత్తినప్పుడు పోలీసులను సంప్రదించాలని, బాలికలకు, మహిళలకు ఇబ్బందులు కలగ కుండా పోలీసులు సమస్యలు పరిష్కరిస్తారన్నారు. విద్యార్థుల చదువుకు ప్రభుత్వాలు ఏర్పాటు చేస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రెండు దశాబ్దాలుగా మహిళలు, పురుషులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత చదువులు చదివి మంచి స్థానాలలో స్థిరపడాలన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేష్, చైతన్య పాఠశాలల డైరెక్టర్ మల్లెపాటు శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఎజిఎం మధు, పాఠశాల ప్రిన్సిపాల్ తిరుమల్, డిఎన్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ తిరుపతితో పాటు అధ్యాపక బృధం పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు నిర్మూలించాలి

**-ఆడ, మగ వివక్ష లేని సమాజాన్ని నిర్మించాలి**

**-డీప్ ఫేక్, సోషల్ మీడియాలతో అప్రమత్తంగా ఉండాలి**


**-జిల్లా కలెక్టర్ రాజర్షిషా**



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజర్షిషా

**మెదక్ అర్బన్, జనవరి24 ప్రభాతవార్త:** కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో బుధవారం జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించారు. జాతీయ బాలిక దినోత్సవంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా అదనపు కలెక్టర్ రమేష్, అదనపు ఎస్పీ మహేందర్‌లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ ఆడపిల్లలపై వివక్ష జాడ్యాన్ని రూపుమాపాలంటే ముందు కుటుంబ వ్యవస్థలో మార్పు రావాలని, అందుకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులు కావాలన్నారు. జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా సంక్షేమ అధికారి బ్రహ్మాజీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి కలెక్టర్ రాజర్షిషా ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆడపిల్లలను రక్షించడం, చదివించడం వలన సమాజంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. ఆడ, మగ అనే తేడాలు పిలిచే పిలుపులో ఉండాలి తప్ప చూపించే ప్రేమలో ఉండకూడదని, సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆడపిల్లలు వివక్షకు గురవుతున్నారని అన్నారు. ఈ జాడ్యాన్ని రూపుమాపాలంటే ముందు కుటుంబ వ్యవస్థలో మార్పు రావాలని, అందుకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులు కావాలని అన్నారు. అమ్మాయిలు ధైర్యంగా సమస్యలను ఎదుర్కొని, బాగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. పాఠశాలలో విద్యార్థి, విద్యార్థినిలకు చట్టాలపై అవగాహన, ప్రతి అంశంపై చర్చించే అవగాహన ఉండాలన్నారు. సమాజంలో అమ్మాయిలు స్నేహితులకు గాని తమ తోటి వారు సమస్యలలో ఉన్నప్పుడు ధైర్యంగా ఎదుర్కనేందుకు తోడ్పాటు అందించాలని సూచించారు. తల్లిదండ్రులు, టీచర్లు స్నేహ భావంతో ఉన్నప్పుడు సమాజంలో అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలను వారితో ధైర్యంగా చెప్పగలుగుతారని తెలిపారు. అధికారులు, ఎన్జీవోలు గ్రౌండ్ స్థాయిలో విచారణ జరిపి సమస్యలను పరిష్కరించాలని, అమ్మాయిలను గర్భస్థ శిశువు నుండి కాపాడుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. బాల్య వివాహాలను అరికట్టాలని సూచించారు. అనంతరం బాలికలు సమాజానికి మణిహారం అని, బాలికలకు రక్షణ కల్పిద్దామని, వారి బంగారు భవితకు పునాది వేద్దామని, స్వేచ్ఛాయుతమైన వాతావరణం, పోషకాహారం అందించి వారి అభివృద్ధికి తోడ్పడుదామని, బాలికలను బ్రతకనిద్దామని, చదవనిద్దామన్నారు. 18 సంవత్సరాలు నిండిన తరువాతే వివాహం చేద్దాం, మన వంతు సహాయం అందించి బంగారు తెలంగాణకు బాటలు వేద్దామని కలెక్టర్ రాజర్షిషా అందరితో ప్రతిజ్ఞ చేయించారు. అమ్మాయిలు వారి వారి అనుభవాల గురించి తెలిపారు. బేటీ బచావో-బేటీ పడావో క్యాలెండర్, కెరీయర్ గైడెన్స్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఇద్దరు ఆడపిల్లలు ఉన్న తల్లిదండ్రులను సన్మానం చేశారు. రాష్ట్ర స్థాయి బాక్సింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించిన ఎస్సీ బాలికల హాస్టల్ నర్సాపూర్‌కు చెందిన మాలోత్ శ్రీలతను అభినందించి శాలువాతో సన్మానించారు. ఈ సమావేశంలో డీఆర్‌వో పద్మశ్రీ, జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకిషన్, డీఎంహెచ్‌వో చందు నాయక్, సూపర్‌వైజర్స్, చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్లు, వివిధ బాలల సంరక్షణ కేంద్రాల నిర్వాహకులు, వివిధ ఎన్జీవోల అధికారులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## రంగనాయకసాగర్ రిజర్వాయర్ కింద ఒక లక్ష 10 వేల ఎకరాలకు సాగునీరు



రంగనాయకసాగర్ వద్ద పంటలకు సాగునీటిని విడుదల చేస్తున్న మంత్రి కొండా సురేఖ

**-3 టిఎంసిల నిలువకు గానూ 2.4 టిఎంసిల నీరు అందుబాటులో ఉంది**

**-యాసంగి పంటలకు సాగునీటిని విడుదల చేసిన మంత్రి కొండా సురేఖ**

**చిన్నకోడూరు, జనవరి 24, ప్రభాతవార్త :** చిన్నకోడూరు మండల పరిధిలోని చంద్లాపూర్ శివారులో గల రంగనాయకసాగర్ రిజర్వాయర్ నుంచి యాసంగి పంటకు సాగునీటిని అందించడానికి రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి కొండా సురేఖ్ బుధవారం రాత్రి బటన్ నొక్కి సాగునీటిని కాల్వల ద్వారా విడుదల చేశారు. అనంతరం రిజర్వాయర్‌లో గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ రంగనాయకసాగర్ కింద 1 లక్ష 10 వేల ఎకరాల సాగు భూమి ఉందన్నారు. రిజర్వాయర్‌లో 3 టిఎంసిల పూర్తి నిలువ సామర్థ్యానికి గానూ 2.4 టిఎంసిల నీరు అందుబాటులో ఉందన్నారు. ప్రధాన కాలువలు, డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణం పూర్తి చేయడం జరిగిందన్నారు. రంగనాయకసాగర్ ఎడమ కాలువ ద్వారా 70 వేల ఎకరాలకు, కుడి కాలువ ద్వారా 40 వేల ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. ఎడమ కాల్వ ద్వారా జిల్లాలోని చిన్నకోడూరు, సిద్దిపేట రూరల్, నారాయణరావుపేట, సిరిసిల్ల జిల్లాలోని ఇల్లంతకుంట, ముస్తాబాద్, తంగళ్లపల్లి మండలాలకు సాగునీరు అందుతుందన్నారు. కుడి కాల్వ ద్వారా సిద్దిపేట అర్బన్, నంగునూర్ మండలాలలోని చెక్ డ్యామ్‌లు, చెరువులుకు సాగునీరు విడుదల చేయడం జరిగిందన్నారు. అలస్యమైన రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని సాగునీటిని విడుదల చేయడం జరిగిందన్నారు. దీంతో యాసంగి పంటలకు సాగునీరు అందడంతో ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్, ఇరిగేషన్ ఇఎన్సీ హరీరామ్, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పూజల హరికృష్ణ, చెరుకు శ్రీనివాస్‌రెడ్డి, దేవులపల్లి యాదగిరి, బొమ్మల యాదగిరి, ఎం.డి.ఇమామ్(అత్తు), దాసరి రాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రశంసా పత్రం అందజేత



ప్రశంసా పత్రం అందజేస్తున్న దృశ్యం

**బెజ్జంకి, జనవరి 24, ప్రభాతవార్త :** గడిచిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం యువజన కాంగ్రెస్ అధ్వర్యంలో మానకొండూర్ నియోజకవర్గంలో ఇంటింటికి ప్రచారంతో పాటు నియోజకవర్గంలో అత్యధికంగా పార్టీ సభ్యత్వాలను నమోదు చేయించినందుకు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శానగొండ శ్రావణ్‌కు బుధవారం గాంధీభవన్‌లో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఇంచార్జి సురభి ద్వివేది, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనరెడ్డి, జిల్లా అధ్యక్షులు పడాల రాహుల్‌లు అభినందించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. అలాగే రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని వారు సూచించారు.

## బిజెపి జిల్లా అధ్యక్షుడికి ఘన సత్కారం



జిల్లా బిజెపి నూతన అధ్యక్షుడు మోహన్‌రెడ్డికి మెమోంటో అందిస్తున్న పార్టీ నాయకులు

**బెజ్జంకి, జనవరి 24, ప్రభాతవార్త :** బిజెపి జిల్లా నూతన అధ్యక్షులుగా నియామితులై బుధవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో బాధ్యతలు స్వీకరించిన గంగాడి మోహన్‌రెడ్డిని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్‌రెడ్డి, మండల అధ్యక్షులు కొలిపాక రాజులు మర్యాద పూర్వకంగా కలిసి మెమోంటోను అందించి అభినందనలు తెలిపారు. అనంతరం శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 27న మెదక్ పట్టణంలో మెగా జాబ్ మేళా

**మెదక్ అర్బన్, జనవరి24 ప్రభాతవార్త:** చైర్మన్ తెలంగాణ రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ ఆదేశానుసారం జిల్లా కలెక్టర్ అనుమతితో ఈ నెల 27వ తేదీన జిల్లాలోని యువతీ యువకుల కోసం మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు యువజన, క్రీడల అధికారి నాగరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి 66 కంపెనీల ప్రతినిధులు సుమారు నాలుగు వేల ఖాళీలతో ఇందులో పాల్గొనబోతున్నారని వివరించారు. విద్యార్హతలు 5వ తరగతి నుండి పీజీ వరకని, వయస్సు 18 నుండి 30 వరకని, స్థలం వైస్రాయ్ గార్డెన్ మెదక్ పట్టణమని తెలిపారు. సమయం ఉదయం 8.00 గంటల నుండి కావున ఆసక్తి గల యువతీ యువకులు ఈ అవకాశాని సద్వినియోగం చేసుకోవాలని యువజన క్రీడల శాఖ అధికారి నాగరాజు తెలిపారు.

## మంత్రి శ్రీనివాస్‌రెడ్డిని కలిసిన అమీన్‌పూర్ కాంగ్రెస్ నాయకులు



మంత్రి శ్రీనివాస్‌రెడ్డిని సన్మానిస్తున్న అమీన్‌పూర్ కాంగ్రెస్ నాయకులు

**అమీన్‌పూర్, జనవరి24 ప్రభాతవార్త:** రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని అమీన్‌పూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు కలిశారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు బుధవారం మంత్రి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. మంత్రి శ్రీనివాస్‌రెడ్డిని కలిసిన వారిలో ఈశ్వర్‌రెడ్డి, చుక్కారెడ్డి, పెద్ద మల్లేష్ యాదవ్, అప్పారావు, మస్తాన్, నాయుడు, సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మల్లుపల్లిలో వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం

**శివ్వంపేట, జనవరి24 ప్రభాతవార్త:** శివ్వంపేట మండలం మల్లుపల్లి గ్రామంలో స్థానిక జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త సహకారంతో ఏర్పాటు చేస్తున్న వాటర్ ప్లాంట్‌ను నర్సాపూర్ శాసన సభ్యురాలు వాకిటి సునితా రెడ్డి, మాజీ శాసన సభ్యులు మదన్‌రెడ్డిల చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వై. రమణాగౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25న ఉదయం 10 గంటలకు జరిగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు, స్థానికులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

## మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

**-మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి**



ఎమ్మెల్యే గాంధీతో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి

**అమీన్‌పూర్, జనవరి24 ప్రభాతవార్త:** అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని బంధం కొంగు ప్రధాన రహదారిపై ఏర్పడిన మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపబోతున్నట్లు మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు. బుధవారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, చందానగర్ కార్పోరేటర్ మంజుల రఘునాథరెడ్డిలతో కలిసి మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి సమస్యను పరిశీలించారు. గత కొద్ది రోజులుగా బంధం కొమ్ము నుండి వచ్చే మురికి నీటిని చందానగర్ ప్రధాన కాలువకు అనుసంధానం చేయడం మూలంగా సమస్యలను పరిష్కరించవచ్చని చైర్మన్ పాండురంగారెడ్డి ఎమ్మెల్యే గాంధీకి సూచించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గాంధీ త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జ్యోతిరెడ్డి, కౌన్సిలర్ బిజిలి రాజు పాల్గొన్నారు.

# అంతరాలు లేని సమాన విద్యను అందించడం ప్రభుత్వాల బాధ్యత

**-టీపీటీఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కొండల్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సంగయ్య**

**మెదక్ మున్సిపాలిటీ, జనవరి24 ప్రభాతవార్త:** అంతరాలు లేని సమాన విద్యను అందించడం ప్రభుత్వాల బాధ్యత అని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొండల్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు సంగయ్యలు పేర్కొన్నారు. బుధవారం మెదక్ పట్టణంలోని టీపీటీఎఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలు కల్పిస్తే కార్పోరేట్ తరహా విద్యను అందించేందుకు టీచర్లు సిద్ధంగా ఉన్నారన్నారు. పాఠశాలల్లో సరైన వసతులు లేకపోవడంతో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని వాపోయారు. టీచర్ల బదిలీలు, పదోన్నతుల్లో జాప్యం చేయకుండా ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. టీచర్ల ఖాళీల భర్తీ కోసం నిరుద్యోగ యువత వేయికళ్లతో ఎదురుచూస్తుందని, వెంటనే ఖాళీగా భర్తీ కోసం చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఎన్‌సీఈఆర్‌టీలో అక్రమ డిప్యూటేషన్లు రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను, ఇతర పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన జీపీఎఫ్‌ను వెంటనే మంజూరు చేయాలన్నారు. స్కావెంజర్స్ లేక అన్ని పాఠశాలల్లో టీచర్లు అనేక అవస్థలు పడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపి వెంటనే స్కావేంజర్‌లను నియమించాలని వారు డిమాండ్ చేశారు. జిల్లాలో నెలకొన్న ఉపాధ్యాయుల సమస్యలపై ఫిబ్రవరి 4న జిల్లా కేంద్రంలో జిల్లా మహాసభలు, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులు హక్కుల సాధన కోసం 11, 12వ తేదీల్లో ఖమ్మం పట్టణంలో టీపీటీఎఫ్ రాష్ట్ర స్థాయి విద్య వైజ్ఞానిక రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహాసభల్లో రెండు రోజుల పాటు ఉపాధ్యాయుల సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర మహాసభల్లో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, టీజేఎస్ ప్రొఫెసర్ కోదండరాంలతో పాటు వివిధ ప్రజా సంఘాల రాష్ట్ర నేతలు, విద్యాశాఖ రాష్ట్ర స్థాయి అధికారులు అతిథులుగా పాల్గొంటారని వారు తెలిపారు. జిల్లా, రాష్ట్ర మహాసభల్లో ఉపాధ్యాయులు పెద్దఎత్తున పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహాసభలకు సంబంధించిన వాల్ పోస్టర్లను టీపీటీఎఫ్ జిల్లా నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కొంగోటి యాదగిరి, ఉపాధ్యాయ దర్శిని ఎడిటర్ శశిధర్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు రామచంద్రారెడ్డి, రాజయ్య, యాదగిరి, భాగ్యలక్ష్మి, నజీర్, యాదగిరి, గోపాల్, విఠల్‌రెడ్డి, కొమ్మ శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, ఫణీంద్ర, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు హీరాలాల్, మధుసుధన్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్, సత్యనారాయణ, సంగీత తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర మహాసభలకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న టీపీటీఎఫ్ నాయకులు

# సూర్య నమస్కారాలు అనారోగ్య సంహరణాలు..

## యోగ విద్యలో సూర్య నమస్కారాలు చాలా ప్రముఖం : సీపీ అనురాధ

**సిద్దిపేట రూరల్, జనవరి 24, ప్రభాతవార్త :** సూర్య నమస్కారావు అనారోగ్య సంహరణాలు..యోగ విద్యలో సూర్య నమస్కారాలు చాలా ప్రముఖమైనవని సీపీ డా॥ అనురాధ అన్నారు. జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్, వ్యాస మహర్షి యోగా సొసైటీ అధ్వర్యంలో నిర్వహిస్తున్న 21 రోజుల సూర్య నమస్కారం చాలెంజ్ కార్యక్రమం వాల్ పోస్టర్‌ను అమె బుధవారం అవిష్కరించి మాట్లాడారు. యోగా ద్వారా అద్భుతాలు సృష్టించవచ్చునని తెలిపారు. ప్రతి రోజు తప్పకుండా శారీరక శ్రమ రన్నింగ్, వాకింగ్, యోగా, స్విమ్మింగ్, సైక్లింగ్ ఏదో ఒక్కటి చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. అన్ని వర్గాల ప్రజలు యోగ విద్యను జీవితంలో భాగం చేసుకోవాలన్నారు. ఈనెల 27 నుంచి ఫిబ్రవరి 16వ రకు అసక్తిగల యోగ సాధకులు ప్రతి రోజు కనీసం 21 సూర్య నమస్కారాలు చేసి సంబంధించిన విషయాన్ని రికార్డు చేసి గ్రూప్‌లో పోస్ట్ చేయాలని సూచించారు. అ సవాళ్ల స్వీకరించిన వారికి సర్టిఫికెట్‌తో పాటు తగిన గుర్తింపు ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నిమ్మ శ్రీనివాస్‌రెడ్డి, తోట అశోక్, తోట సతీష్, తోట సంధ్య, ప్రభాకర్, శ్రీనివాస్, సురేష్, హరిప్రసాద్, మౌనిత తదితరులు పాల్గొన్నారు. కాగా ప్రపంచ యోగ అసోసియేషన్ ద్వారా ఇటీవల న్యాయమూర్తిగా ఎంపికైన తోట సంధ్యకు సర్టిఫికెట్ ప్రధానం చేశారు. వ్యాస మహర్షి యోగా సొసైటీ అధ్వర్యంలో సీపీని ఘనంగా సత్కరించారు.



వాల్ పోస్టర్‌ను అవిష్కరిస్తున్న సీపీ డా॥అనురాధ

# వరి పంటలను పరిశీలించిన మండల వ్యవసాయాధికారి



వరి సాగులో రైతుకు సూచనలు చేస్తున్న ఏఓ నాగేందర్‌రెడ్డి

**మర్కుక్, జనవరి 24 (ప్రభాతవార్త):** మర్కుక్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో రైతులు సాగుచేస్తున్న వరి పంటలను బుధవారం మండల వ్యవసాయాధికారి టి.నాగేందర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరిలో మొగి పురుగు ఎక్కువగా ఆశిస్తోందని, నారుమడిలో ఆశిస్తే మొక్కలు, పిలక దశలో ఆశిస్తే ఈనిన తర్వాత తెల్ల కంకులు బయటకు వస్తాయన్నారు. ఆలస్యంగా లేక ముదురు నారు నాటడం, కరువు పరిస్థితులు, తక్కువ రాత్రి ఉష్ణోగ్రతలు ఉండి, సూర్యరశ్మి రోజుకు 7 గంటలు కంటే ఎక్కువ, నత్రజని తక్కువగా వాడటం వల్ల కాండం బలహీనం కావడం జరుగుతుందన్నారు. ఈ మధ్యకాలంలో రైతులు బయో గుళికలను వాడుతున్నారని, ఈ గుళికల్లో కేవలం మొక్క పచ్చబడడానికి మాత్రమే తోడ్పడుతాయని, ఎటువంటి పురుగు నివారణ జరగదని తెలిపారు. కావున రైతులు ఈ బయో గుళికలను వాడేటప్పుడు వ్యవసాయ అధికారి సూచనలు తీసుకోవాలన్నారు. వరి నాట్లు వేసిన 10 నుంచి 15 రోజుల మధ్యలో కార్టాఫ్ హైడ్రోక్లోరైడ్ గుళికలు 4 కిలోలు లేదా బరోజ్ 3 కిలోల గుళికలు లేదా ఫ్లూబెండమైడ్ గుళికలు 5 కిలోలు లేదా పిప్రోనిల్ 6 కిలోల గుళికలు 10 కిలోల ఇసుకలో కలిపి తప్పనిసరిగా వేసుకోవాలని సూచించారు. అంకురం నుండి చిరుపొట్ట దశలో కార్టాఫ్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్‌పి 2 గ్రాములు లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 18.5 ఎస్‌సి 0.3 మిల్లీ లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి విష్ణువర్ధన్, రజినికాంత్, అశ్విని, రైతులు పాల్గొన్నారు.

## ప్రపంచంలోనే మొట్ట మొదటి కార్మిక సంఘం ఏఐటీయూసి

**-జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రంగారెడ్డి, లక్ష్మణ్‌లు**



ఏఐటీయూసిలో చేరుతున్న బీడీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు శ్రీనివాస్

**సిద్దిపేట రూరల్, జనవరి 24, ప్రభాతవార్త :** ప్రపంచంలోనే మొట్ట మొదటి కార్మిక సంఘం ఏఐటీయూసి అని అ సంఘం జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్‌లు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎడ్ల గురువారెడ్డి భవనంలో బుధవారం ఏఐటీయూసి జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. అనంతరం బీడీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు దికొండ శ్రీనివాస్ ఏఐటీయూసిలో చేరారు. ఏఐటీయూసిలో చేరిన శ్రీనివాస్‌కు యూనియన్ కండువా కప్పి అహ్వానించారు. శ్రీనివాస్‌తో పాటు కార్యవర్గ సభ్యులు సైతం ఏఐటీయూసిలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని రంగాల కార్మికుల హక్కుల కోసం పోరాడే ఏకైక కార్మిక సంఘం ఏఐటీయూసి అన్నారు. ఏఐటీయూసిలో చేరడం సంతోషంగా ఉందని శ్రీనివాస్ తెలిపారు. జిల్లా నాయకత్వం ఎలాంటి బాధ్యతలు అప్పగించిన బాధ్యతతో పని చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో బీడీ, కల్లు గీత, దుబ్బాక హమాలి సంఘాల నాయకులు బత్తిని అంజగౌడ్, అకుల సత్యం, కారంపూరి రవి, నాగమ్మ, భారతి, జ్యోతి, పద్మ, నర్సవ్వ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు విజయం సాధించేందుకు కృషి చేయాలి

**కోహెడ, జనవరి 24, ప్రభాతవార్త:** క్రీడాకారులు ప్రతిభ కనబర్చి విజయం సాధించేందుకు కృషి చేయాలని సర్పంచ్ ఎడబోయిన సత్తయ్య అన్నారు. మండల పరిధిలోని బస్వాపూర్‌లో బుధవారం క్రికెట్ టోర్నమెంట్‌ను సర్పంచ్ బ్యాటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నేటీ యువత క్రీడల్లో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇలాంటి టోర్నమెంట్‌లో గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఎంతో మేలు చేస్తాయన్నారు. టోర్నమెంట్‌ను గ్రామీణ ప్రాంత క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కోహెడ ఎస్ఐ తిరుపతి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని గ్రామీణ క్రీడాకారుల్లోని నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు టోర్నమెంట్ నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. విజేతకు రూ.10 వేలు, రన్నర్ జట్టుకు రూ. 5 వేలు అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు కృష్ణారెడ్డి, సంతోష్, సంపత్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద ధర్మయ్య, మాజీ సర్పంచ్ తాటిపాముల శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి కొక్కుల రమేష్, మాజీ ఉప సర్పంచ్‌లు మంచాల అంజనేయులు, సీనియర్ నాయకులు కొక్కుల సురేష్, తాటిపాముల ప్రవీణ్, బూరుగుల శ్రీనివాస్, వర్కుల్ గణేష్, ముజ్జు, ఎక్బాల్, సాయిరాం, తిరుపతి, సింగరి ప్రవీణ్, బాబు, భరత్, రాజు, శ్రావణ్, దీపక్, పవన్, సజ్జు, ధనుష్, గ్రామస్తులు పాల్గొన్నారు.



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

## పాఠశాలకు 50వేల సౌండ్ సిస్టం వితరణ



పూర్వ విద్యార్థిని సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

**అక్కన్నపేట, జనవరి24ప్రభాతవార్త** మండలంలోని మల్లంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు కోమటి రాజవారు స్మారకార్థం వారి కుమారుడు లింగమూర్తి బుధవారం రూ 50వేలు విలువైన సౌండ్‌సిస్టంను విరాళంగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి తండ్రి పదవ వర్ధంతి సందర్భంగా ఏర్పాటైన ఈ సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పాఠశాలలో చదివే విద్యార్థులను ప్రోత్సహించే విధంగా ప్రతీ ఏటా పదవ తరగతి విద్యార్థులకు బహుమతులను అందిస్తామన్నారు. పాఠశాలలో జరిగే కొన్ని కార్యక్రమాల నిర్వహన సమయంలో సౌండ్ సిస్టం లేక ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకుని ఈ సౌండ్ సిస్టం ఇప్పించడం జరిగిందన్నారు. అంతే కాకుండా క్రీడాకారులకు క్రీడా సామాగ్రి అందజేశారు. కార్యక్రమంలో కోమటి రాజవీరు కుమారుడు వెంకన్న, లింగమూర్తితో పాటు అక్కన్నపేట ఎంపిపి మాలోతు లక్ష్మిభీలునాయక్, ఆ గ్రామ సర్పంచ్ మార్క తిరుపతి, ఎంపిటిసి శ్రీనివాస్, రాజవీరు ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**-పూర్వ విద్యార్థిని సత్కరించిన ఉపాధ్యాయులు**

మల్లంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి గుగులోతు మొగిలి నాయక్‌ను బుధవారం పాఠశాల ఉపాధ్యాయులు శాలువాతో సత్కరించారు. తమ పాఠశాలలో చదువుకుని జీవితంలో పోలీస్‌గా స్థిరపడి హుస్నాబాద్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయనను అభినందించారు. మొగిలినాయక్ అనేక సార్లు పాఠశాలలో జరిగిన వివిధ కార్యక్రమాలలో విద్యార్థులకు విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించినట్లు తెలిపారు. అనంతరం మొగిలినాయక్ మాట్లాడుతూ పాఠశాలలో చదువుకునే క్రీడాకారులకు తనవంతు సహకారం ఎప్పటికీ అందిస్తానన్నారు. ప్రతీ క్రీడాకారునికి క్రీడా దుస్తులను అందింస్తానన్నారు. పాఠశాలలో నిర్వహించిన కోకో పోటీలో గెలుపొందిన క్రీడాకారులకు రూ 2వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు గుగులోతు రంగా, జంగపల్లి వెంకటనర్సయ్య, శ్రీనివాస్, లింగయ్యానాయక్. పంతుల్ నాయక్, శ్రీనివాస్, వెంకన్న, మొబిన్ అలి, నాగరాజు, మురళిధర్, రాజేందర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాధనం దిగమింగారు..మేడిగడ్డను కూల్చారు

**-బిసిసంక్షేమసంఘం జాతీయప్రధాన కార్యదర్శి అయిలేష్‌యాదవ్**

**హుస్నాబాద్, జనవరి24, ప్రభాతవార్త :** తెలంగాణ రైతాంగానికి సాగునీరు అందిసానతమని గొప్పటు చెప్పుకుని తెలంగాణ రాష్ట్రంలోని ప్రజాధనాన్ని దాదాపు 3200వందల కోట్లు దిగమింగిన అప్పటి తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ అనతి తనయుడు కెటిఆర్‌తో పాటు ప్రాజెక్ట గుత్తేదారు అయిన ఎల్అండ్‌టిసంస్థ ప్రతినిధులపై సంపూర్ణంగా విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని బిసిసంక్షేమసంఘం ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ నాయకులు గొర్ల అయిలేష్‌యాదవ్ డిమాండ్ చేశారు. ఈ విషయంలో ఇప్పటికే విచారణను ఇక్కడి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విజిలెన్స్ అధికారుతో విచారణ చేపట్టిందని దీనిపై నిజానిర్ధారణ కూడా జరిపిన అధికారులు వారిపై దృష్టిసారించి కఠిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కాంగ్రెస్ నాయకులు పెరుమాండ్ల నర్సాగౌడ్, సింగిల్‌విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, కౌన్సిలర్ వల్లపు రాజు తదితరులు పాల్గొన్నారు.

## బైండ్ల భవనీయ సంఘం మండల నూతన కార్యవర్గం ఎన్నిక



బైండ్ల భవనీయ సంఘం నూతన కార్యవర్గం

**చిన్నకోడూరు, జనవరి 24, ప్రభాతవార్త :** బైండ్ల భవనీయ సంఘం మండల నూతన కార్యవర్గాన్ని మండల కేంద్రమైన చిన్నకోడూరులోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు మిట్టపల్లి గణేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శి బచ్చలి బాబు, జిల్లా అధ్యక్షులు మారపాక శివకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి భరత్‌కుమార్ చేతుల మీదుగా నియామకం పత్రాలను అందజేశారు.

**మండల నూతన కార్యవర్గం**

బైండ్ల భవనీయ సంఘం మండల నూతన అధ్యక్షులుగా మిట్టపల్లి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి బచ్చలి బాలకిషన్, గౌరవ సలహాదారులుగా బచ్చలి యాదగిరి, మిట్టపల్లి మహేష్, ఉపాధ్యక్షులుగా మిట్టపల్లి శ్రీనివాస్, మిట్టపల్లి అంజి, ప్రధాన కార్యదర్శిగా బచ్చలి బాలకిషన్, కార్యదర్శులుగా మిట్టపల్లి పర్శరాములు, మిట్టపల్లి భాను, కోశాధికారిగా మిట్టపల్లి నవీన్, సహాయకార్యదర్శులుగా బచ్చలి అభిలాష్, మిట్టపల్లి ప్రశాంత్, కార్యవర్గ సభ్యులుగా మిట్టపల్లి రాజు, మిట్టపల్లి అశోక్, మిట్టపల్లి మహేష్, మిట్టపల్లి ప్రభాకర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు మిట్టపల్లి ప్రసాద్, మిట్టపల్లి రాంబాబు, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్లంబర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడిగా లింగమూర్తి



నియామకపత్రం పొందుతున్న దృశ్యం

**హుస్నాబాద్, జనవరి24, ప్రభాతవార్త** హుస్నాబాద్‌లోని ఆర్యవైశ్య భవన్‌లో బుధవారం ప్లంబర్ అసోసియోషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘం గౌరవ అధ్యక్షునిగా కేడం లింగమూర్తితో పాటు నూతన అధ్యక్షునిగా దానంపల్లి సారయ్య, ప్రధాన కార్యదర్శిగా డప్పు సంపత్, ఉపాధ్యక్షులుగా ఎండి యూసఫ్‌ఖాన్, కోశాధికారిగా తాడూరి లక్ష్మన్, సహాయ కార్యదర్శిగా ఓం ప్రకాష్‌చారి, ముఖ్య సలహాదారులుగా రాము, ఆంజనేయులు, బాబాసభ్యులు వెంకటేష్, శ్రీనివాస్, శివ, రాంబాబు, రాజేష్, షాబీర్, శంకర్, రాంరెడ్డి, రాజు, శ్రీనివాస్, రాజలింగంలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన గౌరవ అధ్యక్షునిగా ఎన్నికైన లింగమూర్తి మాట్లాడుతూ ప్లంబర్ అసోసియోషన్ సంఘ భవన నిర్మాణం కొరకు స్థల కేటాయింపు విషయంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో మాట్లాడి ఒప్పిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెన్న రాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ బిల్డింగ్ మిగులు పనులకు రూ 1కోటి

**-సాధారణ సమావేశంలో కౌన్సిల్ తీర్మానం...**



మున్సిపల్ సాధారణ సర్వసభ్య సమావేశం దృశ్యం

**హుస్నాబాద్, జనవరి24, ప్రభాతవార్త** హుస్నాబాద్‌లో నిర్మిస్తున్న మున్సిపల్ బిల్డింగ్ మిగులు పనులకు రూ 1కోటి కేటాయించినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న తెలిపారు. బుదవారం రోజున మున్సిపల్ కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశంకు ఆమె అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో హుస్నాబాద్ మున్సిపాటిలీ అభివృద్ధి పెద్దపీట వేసినట్లు సూచించారు. నిర్వహించిన సమావేశంలో మొత్తం 28 అంశాలకు కౌన్సిల్ ఆమోదించిందని, హుస్నాబాద్ స్టేడియం వద్ద ఉన్న స్మశాన వాటికలో లైట్లు, క్లీనింగ్ కొరకు 10లక్షలు, క్లీన్ టాయిలెట్ క్యాంపయిన్‌లో భాగంగా అన్ని టాయిలెట్స్ నిర్వహణ, మరికొన్ని టాయిలెట్ల నిర్మాణం, వాటి పరిశుభ్రత కొరకు రూ23లక్షలు, మల్లెచెట్టు చౌరస్తాలో నిర్మించిని షాపింగ్ కాంప్లేక్స్ మిగులు పనులకు అదనంగా 4లక్షల 50వేలు, పారిశుద్య కార్మికుల దుస్తులు, వారి నిర్వహన, నూనె, సబ్బులు, పాదరక్షలకు 4లక్షల 90వేలు, మంచినీటి సరఫరాకు బావుల్లో క్లోరినేషన్ కొరకు 99వేలు, మంచినీటి సరఫరాకు ట్యాంకుల రిపేరుకు రూ10లక్షలతో పాటు మరిన్ని అంశాలకు కౌన్సిల్ తీర్మాణం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అనిత, కమిషనర్ రాజశేఖర్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## గుండెపోటుతో గ్రామపంచాయతీ కార్మికుడు మృతి



కార్మికుని కుటుంబాన్ని పరామర్శిస్తున్న అడిషనల్ డిఆర్‌డిఓ కౌసల్యాదేవి

**మర్కుక్, జనవరి 24 (ప్రభాతవార్త):** మండలకేంద్రమైన మర్కుక్ గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య కార్మికునిగా పనిచేస్తున్న పెంబర్తి పెద్దరాజు(40) మంగళవారం సాయంత్రం గుండెపోటుతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న సిద్దిపేట జిల్లా అడిషనల్ డిఆర్‌డిఓ కౌసల్యాదేవి స్థానిక సర్పంచ్ భాస్కర్‌తో కలిసి మృతుని కుటుంబసభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా కౌసల్యాదేవి మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుడు పెద్దరాజు అకస్మాత్తుగా మృతిచెందడం చాలా బాధాకరమని, మృతుని కుటుంబానికి ప్రభుత్వం నుంచి సహాయం అందేలా కృషి చేస్తానని తెలిపారు. అలాగే మృతుని కుటుంబానికి స్థానిక సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ రూ.10వేలు, మొర్సు శ్రీనివాస్‌రెడ్డి రూ.10వేలు, ఎంపిటిసి చైతన్య శంకర్‌రెడ్డి రూ.5వేలు అందజేయగా పంచాయతీ కార్మికులు అందరు కలిసి రూ.10వేల సహాయం అందించారు. పరామర్శించిన వారిలో ఎంపిటిసి చైతన్య శంకర్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మొర్సు శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ వార్డు సభ్యులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## తాటిచెట్టుపై నుండి పడి గీత కార్మికుడి మృతి

**హుస్నాబాద్, జనవరి24, ప్రభాతవార్త :** తాటిచెట్టుపై నుండి కిందపడి గీత కార్మికుడు మృతి చెందిన సంఘటన హుస్నాబాద్ మండలంలోని కూచనపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే కూచనపల్లి గ్రామానికి చెందిన మాటూరి రవి బుధవారం ఉదయం రోజు మాదిరిగానే తాటి చెట్టు ఎక్కి కల్లు తీసే క్రమంలో కాలు జారడంతో పై నుండి కింద పడిపోయాడు, కింద పడిన రవిని గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజిఎంకు తరలించగా చికిత్స పొదుతూ మృతి చెందినట్లు పందిల్ల గ్రామ సర్పంచ్ తోడేటి రమేష్ తెలిపారు. మృతునికి భార్య కళవ్వతో పాటు ఒక కుమారుడు, ఒక కమార్తె ఉన్నారు. మృతి చెందిన రవి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సర్పంచ్ రమేష్‌గీతా పారిశ్రామికసంఘం సభ్యులు పెరుమాండ్ల నర్సాగౌడ్‌లు డిమాండ్ చేశారు.

